## కాంగ్రెస్‌శక్తి అమోఘం: అకుంఠితం

# విక్రమ సింహపురిలో ఆంధ్రకేసరి గర్జన

### కార్యక్రమం

"ఆంధ్రకేసరికి జై." అను విద్యార్థి కాంగ్రెస్ విజయ నినాదములతో, స్థానిక కాంగ్రెస్ వాదుల పురప్రముఖులు శ్రీ ప్రకాశం పంతులుగారికి 25 తేది ఎక్స్‌ప్రెస్‌లో కార్యదర్శి భవాని ప్రసాద్‌తో కలిసి నెల్లూరు విచ్చేసిన సందర్భమున స్టేషనావద్ద ఘనమైన స్వాగత మొసంగారు. విద్యార్థి కాంగ్రెస్ వాలంటీరుదళమువారు కట్టుదిట్టములతో జనసమూహమును సర్దుబాటు చేయుటలో అమోఘముగ పనిచేశారు.

తూములూరు శివరామయ్యగారింట్లో బస చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి, 1923 లో ఆయనచే ప్రారంభింపబడిన యీనాడు హైస్కూలుగా పెరిగియున్న శ్రీ కస్తూరిదేవి బాలికల హైస్కూలును, అనాథ శిశు శరణాలయమును సందర్శించి, న్యాయవాదుల సన్మానం, విద్యార్థుల సన్మానం, వర్తకుల, వర్తక గుమాస్తాల సన్మానాలను, హోటలు యజమానుల టీ పార్టీ, విద్యార్థి కాంగ్రెస్ సన్మానం అన్నీ పూర్తి చేసుకొని సాయంత్రం టౌనుహాలులో జరిగిన జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ కార్యవర్గంతో 'భావికార్యక్రమం' గురించి సూచనలొసంగినమీదట, టౌనుహాలు ఆవరణలోనే బ్రహ్మాండమైన బహిరంగసభలో నేటి రాజకీయ పరిస్థితులపై ఉపన్యసించారు. ఆ సభకు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అధ్యక్షత వహించారు.

### దేశద్రోహికి పరాభవం

ఒక దేశద్రోహిని దేశభక్తిగీతం పాడుటకు అధ్యక్షుడు ఆహ్వానించటం అందరికీ ఆవేశకారణమైంది. అన్నిమూలలనుంచి "దేశద్రోహి, దిగు, దిగు" అని కేకలువేశారు. సభికుల అభిప్రాయమును అధ్యక్షుడు త్రోసివేయ జాలలేదు గదా! దేశద్రోహి వేదికనుండి దించబడిన పిమ్మట ప్రకాశంగారు తెలుగుబిడ్డల సేవ సింహగర్జనచేశారు.

## విద్యార్థి కాంగ్రెస్ బిడ్డల దేశసేవ నిరుపమానం'— వారికివే మన జోహారులు

కాంగ్రెస్‌చరిత్రను, ఆగస్టుఉద్యమాలను సింహావలోకించి కాంగ్రెస్ అమరం గనక ఆ దివ్యజ్యోతిలో ప్రకాశమానంగా దేశాన్ని సేవించవలసిందని ఆంధ్రకేసరి శ్రీ టి. ప్రకాశంగారు 25 తేదీ పురమందిర ఆవరణలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ఉద్బోధించారు.

### దొంగ దేశభక్తులు

"మైక్యకోసి కాంగ్రెస్‌నాయకులు మరల బయటకు రారని భ్రమించి, కాంగ్రెస్ వ్యతిరేకులు, కుక్కగొడుగులవలె, రకరకాల పార్టీలుగా బయలుదేరి, కాంగ్రెసును నిందిస్తూ, పైకిమాత్రం కాంగ్రెస్‌భక్తులవలె నటించుచూవచ్చారు. పైకి కాంగ్రెస్‌నాయకుల విడుదలచేయుండి అని తీర్మానంచేస్తూనే, లోలోన గోతులుత్రవ్వుతూవచ్చారు. వీరి కాంగ్రెస్ వ్యతిరేకత "కాంగ్రెస్ జపాను ఆహ్వానిస్తున్నది" అని శ్రైల గోడలమీద వ్రాయుటంవరకుపోయింది. ఇట్లావరెన్ని విధాల ప్రచారంచేసినా, కాంగ్రెస్ ఇనుమడించిన శక్తితోనే బయటకు వచ్చింది. రానున్న ఎన్నికలలో ప్రజలీసత్యాన్ని నిరూపించి, తమ కాంగ్రెస్‌భక్తిని ప్రకటించగలరు" అన్నారు.

"మేమందరం జైళ్లలోయున్న యీ మూడు సంవత్సరాలలో విద్యార్థి కాంగ్రెస్ కాంగ్రెస్‌ప్రతిష్ఠనిల్పుటకు, పలుకుబడిని పెంపొందించుటకు చేసిన సేవ అమోఘమైనది. భారత స్వాతంత్ర్యోద్యమంలో వారు నిర్వహించినపాత్ర, సువర్ణాక్షరాలలో చరిత్రయందు లిఖింపబడనగును" అన్నారు.



### చినచెరుకూరులో

మరునాడు ఉదయం నెల్లూరునుంచి చినచెరుకూరు వెళ్లి రామారాఘవరెడ్డిగారి ఖాదీ ఉత్పత్తికేంద్రం సందర్శించి, హరిజనహాస్టలు ప్రారంభించి, ఆగ్రామస్థుల సన్మానానంతరం మధ్యాహ్నం ప్యాసింజర్‌లో కావలివెళ్లి చిత్తరంజనహాలు బహిరంగసభలో ఉపన్యసించారు.

## ఆంధ్రకేసరికి నెల్లూరు జిల్లా కానుకలు రు 3746 లు

నెల్లూరులో ప్రకాశంగారికి యీక్రింది విధంగా కానుకలు సమర్పించబడ్డాయి. జిల్లా రు. 1000 లు హోటలు తరఫున 108 లు, స్టోన్‌హౌస్‌పేట వర్తకులు రు 560 లు, సంతపేట ఉనుపవర్తకులు రు 116 లు, వర్తక గుమాస్తాలు రు 116 లు, హోటల్ యజమానులు రు 116 లు. చినచెరుకూరులో రు 348 లు. బోమాటి మల్లారెడ్డి రు 116, నెల్లూరు సుబ్బారెడ్డి రు 100 లు, కానుకలు సమర్పించారు. నెల్లూరు విద్యార్థి కాంగ్రెసువారు రు 116 లు చదివించారు.

కావలిలో ప్రజలు 116 లు, వకీళ్లు 116 లు, వైశ్యసంఘం 116 లు, జలదంకిపిర్కా 116 లు, జిల్లా పిచ్చయ్య 116 లు, విద్యార్థికాంగ్రెస్ 40 లు, అల్లంపాటి రామచంద్రారెడ్డి 30 లు, బొల్ల వెంకట చలమయ్యశెట్టి 10 లు సమర్పించారు.

---

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో,

స్మాలు 270/42

వాది: దమ్ము కొండమ్మ (దకలికొండ మాలవాడ)

ప్రతివాదులు: 1. గుండ్లపల్లి మునిగాడు

2. „ వెంగి (దాకలికొండమాలవాడ)

మీ తాలూకు ఆస్తి కొంటిన స్థిరాస్తిని తేదిల కోరినందుకు తేలునోటీసుకు 12—9—45 తేదికి వాయిదావేసినారు. వాయిదాలోగా పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలను తెలుపుకొనని యెడల ఆస్తి అస్తికి పాటలు నిర్ణయించి యీలములకు ఉత్తరువు చేయబడును.

యం. వెంకటనారాయణయ్య. వాది ప్లీడరు.

---

కావలి డి. ము. కోర్టులో

స్మాలు 249/1945.

వాది: బొమ్మిశెట్టి నరసింహం

ప్రతివాదులు: 1. షేకు అల్లిసాహెబు

2. షేకు రంతూసాహెబు సౌదాగా సెట్టు.

యీ పెంబరు వాది ప్రాంసరినోటును బట్టి రు 69—15—0 లకు దావావేసియున్నారు. ప్రతివాదులు గల ఆక్షేపణ 12—9—45 తేది పగలు 11 గంటలకు యీకోర్టులో హాజరు అయి తెలుపుకోవలెను.

కావలి 25—8—45 } దేశభక్త నారాయణమూర్తి, వాది ప్లీడరు.


# ది న్యూ ఇండియా అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

హెడ్‌ఆఫీసు - బొంబాయి

## జీవిత, అగ్ని, నావిక, ప్రమాద భీమాలు.

అధ్యక్షులు: సర్ చునిలాల్ వి. మెహతాగారు

ఉపాధ్యక్షులు: జె. ఆర్. డి. తాతాగారు

జీవిత భీమాకు సంబంధించిన లెక్కలు.

| | |
|---|---|
| 1944 లో క్రొత్తవ్యాపారం .... .... .... .. | 6 కోట్లకు మించినది. |
| 1944 డిసెంబరు 31 నాటికి మొత్తంవ్యాపారం.... .... .... | 21 .. |

కంపెనీ ఆర్థిక సంఖ్యలు.

| | |
|---|---|
| చెల్లించబడిన పెట్టుబడి .... .... .... | రు: 71,21,055. |
| మొత్తం ఫండ్సు .... .... .... | .. 6 కోట్లకు మించినది. |
| మొత్తం ఆస్తి .... .... .... | .. 8 కోట్లు షుమారు. |
| ఆరంభంనుండి చెల్లించబడిన ప్రీమియముల మొత్తం .... .... | .. 22 కోట్లకు పైన |
| మొత్తం చెల్లించబడిన క్లెయిములు .... .... .... | .. 11 కోట్లకు మించినది |

ఇన్సూర్ చేయుటానికి, ఏజన్సీ తీసుకోటానికి, యిదే ఉత్తమమైన భీమాసంస్థ

— వివరాలకు —

వై. బి. రెడ్డి
ఏజన్సీల ఇన్‌స్పెక్టరు
(గుంటూరు - నెల్లూరు జిల్లాలకు)
గాంధిరోడ్డు — నెల్లూరు.

కె. గణపతి
బ్రాంచి మేనేజరు
4. ఆర్మేనియన్ స్ట్రీట్
మదరాసు.

# రెడ్డిజనసంఘ

# రజతోత్సవం-మహాసభ

## నెల్లూరులో సెప్టెంబరు 9,10 తేదులు

| | | |
|---|---|---|
| రజతోత్సవ అధ్వర్యం | : | మునగాల సంస్థానాధిపతులు |
| మహాసభాధ్యక్షత | : | శ్రీ గద్వాల మహారాణిగారు |
| ప్రారంభకులు | : | డా. సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారు |

—: కార్యక్రమము :—

### 9-9-45 ఆదివారం

సా॥ 4 గంటలకు రజతోత్సవము

1. స్వస్తివాచకము
2. మునగాల రాజాగారిని అధ్యక్షపీఠ మలంకరింపగోరుట.
3. కార్యదర్శి సంఘనివేదికను చదువుదురు.
4. పద్యములు.
5. ఉపన్యాసములు.
   శ్రీమతి కె. రామసుబ్బమ్మ
   శ్రీ సురవరం ప్రతాపరెడ్డి బి.ఏ.బి.యల్.
   శ్రీ డి. రామలింగారెడ్డిగారు ఎం. ఏ, బి, ఎల్.
6. బెజవాడ గోపాలరెడ్డిగారు వందనసమర్పణ గావింతురు.

రాత్రి 9.30 ని. కవికోకిల దువ్వూరు రామిరెడ్డికృత మీరాబాయి నాటక ప్రదర్శనము.

### 10-9-45 సోమవారం

ఉదయం 8 గంటలకు మహాసభ

1. స్వస్తివాచకము.
2. స్వాగత సంఘాధ్యక్షుని భాషణము.
3. అధ్యక్షులవారి ఉపన్యాసము.
4. తీర్మానములు.
5. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు వందన సమర్పణము గావింతురు.

గమనిక: తమకు నెల్లూరున వసతి యేర్పాట్లకు ముందుగా కార్యదర్శిగారికి తెలుపప్రార్థితులు.

## అందరూ ఆహ్వానసంఘ సభ్యులు గండని ప్రార్థన.

నెల్లూరు జిల్లావారుమాత్రం ఆహ్వానసంఘ సభ్యులుగా నుండవచ్చు.

ఆహ్వానసంఘ సభ్యత్వరుసుము రు. 15—0—0 లు.

ఆహ్వానసంఘ సభ్యులుకాని యితర జిల్లాలవారికి ప్రతినిధి రుసుము రు, 3—0—0 లు

రెడ్డి విద్యార్థులకు రుసుములేదు. వారు విద్యార్థి ప్యాసు వాలంటీరు కాప్టెనగు డా॥ యం. వి. కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంటగు ఎ. సంజీవిరెడ్డిగార్లవద్ద పొందవచ్చును.

### నాటక పాత్రధారులు

★

| | | |
|---|---|---|
| రాజా | : | అల్లారెడ్డి రాధాకృష్ణారెడ్డి |
| అక్బర్ | : | ఎం. విశ్వనాథరెడ్డి |
| మురళీదాసు | : | టి. వి. రమణారెడ్డి |
| తానాసేన | : | చంద్రశేఖర్ |
| మీరాబాయి | : | కామాక్షీదేవి |
| సుశీల | : | చంద్రకాల |

### ఆహ్వాన సంఘము

★

అధ్యక్షులు

**తిక్కవరపు రామిరెడ్డి**

కార్యదర్శి

**వేనకూరు ఆదిశేషారెడ్డి**

అడ్వకేటు . నెల్లూరు.

### —: కమిటి సభ్యులు :—

బెజవాడ రామచంద్రారెడ్డి, సి. బి, ఇ.
రావుసాహెబు ఆత్తివరపు వెంకటరామరెడ్డి
రావుసాహెబు సానికొమ్ము మాలకొండారెడ్డి
రావుసాహెబు పొణకా గోవిందరెడ్డి
రేబాల పట్టాభిరామరెడ్డి
రేబాల లక్ష్మీనరసారెడ్డి
రేబాల దశరథరామరెడ్డి
పొన్నలూరు వీరరాఘవరెడ్డి
ఆనం చెంచుసుబ్బారెడ్డి
నరుకూరు కోదండరామరెడ్డి
పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి

★

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)